सहकार संरक्षण समिति

సహకార సంరక్షణ సమితి

**Co-operative Movement Protection Council**

STATE CONVENING COMMITTEE, ANDHRA PRADESH

H. No :1-10-134/11(3), Mayur Marg, Begumpet, Hyderabad - 500 016. A.P., Ph : 7768911.


ఆర్యా !

విషయము : "సింగిల్ విండో" అమలు విశ్లేషణ - ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ - సహకార సంరక్షణ సమితి - నివేదన

× × ×

సహకార అభివాదములు!

**"జన్మభూమి స్ఫూర్తి "**

సహకార వ్యవస్థ వినియోగదారులైన సభ్యుల ఆధిపత్య వ్యవస్థగా అభివృద్ధి చెందుటకు చట్టపరంగా సానుకూల మార్పులు తెచ్చి ఆదర్శవంతమైన సహకార ఉద్యమము నిర్మించుటకు దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.

అన్ని రంగాలలో ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధి సాధించాలనే ధ్యేయంతో "జన్మభూమి" భావనను ముందుకు తెస్తున్న ప్రభుత్వము, సహజంగానే సహకార భావనకు, విధానానికి ఆధారమైన "జన్మభూమి" భావనను మరింత ఫరిడవిల్లడానికి, సహకార చట్టాలలో మార్పులు తేవడము అనివార్యమైంది.

ప్రజలు తమ ఆర్థిక, సాంఘీకాభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే "జన్మభూమి" భావన. ఈ "జన్మభూమి" భావనే సహకార విధానానికి ఆధారం. సంఘ సభ్యులు చురుకుగా తమ సంఘ వ్యవహారంలో పాల్గొనుటే సంఘ అభివృద్ధికి గీటురాయి. అనగా సంఘము సభ్యుని అందుబాటులో ఉండటము ద్వారానే సభ్యుని చొరవకు అవకాశము ఉంటుంది.

రాష్ట్రంలోని సహకార పరపతి వ్యవస్థలో సానుకూల మార్పులు తెస్తు, రైతాంగానికి పరపతి, మార్కెటింగ్ బ్యాంకింగ్ సేవలు పారదర్శకతో అందించడానికి ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచనపరంగా "సహకార సంరక్షణ సమితి" తన వంతు పాత్ర నిర్వహించిన విషయం తమరికి తెలుసు. పునర్వ్యవస్థీకరణకు, సహకార పరపతి వ్యవస్థను బలోపేతము చేయు దిశలో ప్రభుత్వం నిర్ణయాలు చేయుటకు, "సింగిల్ విండో"ల అమలును విశ్లేశిస్తు తమరి పరిశీలనకు "సహకార సంరక్షణ సమితి" నివేదిస్తుంది.

**"సింగిల్ విండో" పథకం : అమలు-విశ్లేషణ**

1985లో నల్గురు సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారుల కమిటి, రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి, ప్రాథమిక వ్యవసాయక సంఘాల ఎదుర్కొంటున్న బలహీనతలను ఈ విధంగా పేర్కొంది.



Scanned by CamScanner

1. ఈ సంఘాలు ఆర్థికంగా బలహీనంగా ఉండటము వలన వాటి వ్యాపారాన్ని పెంచుకోలేక పోతున్నాయి
2. మార్కెటింఘ్, వినియోగ సేవలలో సమన్వయం లేకపోవడము.
3. వ్యాపార నిపుణత గల మేనేజర్లను తీసుకోక పోవడము.

ఈ బలహీనతలను అధిగమించడానికి, అంతకు ముందే 1977 సంవత్సరంలో డాక్టర్ హాజారియా కమిటి సూచించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణ వ్యవస్థల ఏకీకరణ అంశాన్ని పరిగణలోకి తీసుకొని "సింగిల్‌విండో" పథకాన్ని మార్కెటింగ్, వినియోగ, బ్యాంకింగ్ సేవలు అందించే విధంగా రూపొందించి, అమలుకు సూచించింది ఆ నలుగురి కమిటి. ఈ 'సింగిల్ విండో' పథకాన్ని 1987 నుండి రాష్ట్రంలో అమలు చేస్తున్నాం.

**సింగిల్ విండో ధ్యేయాలు :**

రైతుకు పరపతి, మార్కెటింగ్, వినియోగ, బ్యాంకింగ్ సేవలు అందించడము, ధ్యేయాల అమలు క్రమములోనే పైన పేర్కొన్న బలహీనతలను అధిగమించడము.

గతంలో నున్న 6,785 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను 4,610 గా కుదిస్తు సింగిల్‌విండో పథకమును రాష్ట్ర ప్రభుత్వము అమలు పరిచింది.

15 సంవత్సరాల సింగిల్ విండో విధానము అమలు తర్వాత, నేడు కొన్ని జిల్లాలో సంఘాలు స్వయం సమృద్ధి చెందగా, కొన్ని జిల్లాల్లో అత్యధిక సంఘాలు నష్టాలలో ఉన్నాయి. జిల్లాలవారిగీ స్వయంసమృద్ధి చెందిన సంఘాలు, నష్టాలలో నున్న సంఘాలు ప్రభుత్వం మరియు బ్యాంకు అధికారులు సేకరించిన మూసివేతకు గురి అవుతున్న, నష్టాలలో నున్న సంఘాల పరిస్థితిని ఈ క్రింది పట్టిక ద్వార విశ్లేషించుటకు అవకాశము కల్గుతుంది.

ఈ సంఘాల పనితీరును సభ్యుని అందుబాటు అంశాలను ఈ క్రింది పట్టికను పరిశీలించడము ద్వార తెలుసుకోవచ్చు.

| S.No. Name of the District | No. of Villages in the Dist. | No. of PACS in the Dist. | No. of Villages per PACS | Vaible + Potential Viable Min. 1 PACS per Mdl. | Non-Viable PACS | % of PACS Non-viable in the Dist. | No. of Vill. per PACS after Restructure | Re-marks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. Srikakulam | 1921 | 163 | 12 | 44 | 119 | 73% | 44 | |
| 2. Vizianagaram | 1461 | 156 | 9 | 33 | 123 | 79% | 44 | |
| 3. Visakhapatnam | 3211 | 111 | 29 | 91 | 20 | 18% | 35 | |
| 4. East Godavari | 1317 | 352 | 4 | 296 | 56 | 16% | 4 | |
| 5. West Godavari | 895 | 265 | 3 | 232 | 33 | 12% | 4 | • |
| 6. Krishna | 942 | 459 | 2 | 394 | 65 | 14% | 2 | • |
| 7. Guntur | 751 | 288 | 3 | 220 | 68 | 24% | 3 | • |
| 8. Prakasham | 1010 | 216 | 5 | 115 | 101 | 47% | 9 | |
| 9. Nellore | 1188 | 197 | 6 | 171 | 26 | 13% | 7 | |
| 10. Cuddapah | 965 | 128 | 7 | 98 | 30 | 23% | 10 | |
| 11. Kurnool | 945 | 179 | 5 | 131 | 48 | 27% | 7 | |
| 12. Ananthapur | 968 | 226 | 4 | 192 | 34 | 16% | 5 | |
| 13. Chittoor | 1534 | 173 | 9 | 168 | 5 | 3% | 9 | |
| 14. Adilabad | 1753 | 190 | 9 | 130 | 60 | 32% | 13 | |
| 15. Ranga Reddy | 940 | 133 | 7 | 105 | 28 | 21% | 9 | |
| 16. Karimnagar | 1098 | 207 | 5 | 202 | 5 | 2% | 5 | |
| 17. Khammam | 1238 | 206 | 6 | 113 | 93 | 45% | 11 | |
| 18. Mahabubnagar | 1553 | 163 | 10 | 94 | 69 | 42% | 17 | |
| 19. Medak | 1265 | 218 | 6 | 132 | 86 | 39% | 10 | |
| 20. Nalgonda | 1152 | 250 | 5 | 140 | 110 | 44% | 8 | |
| 21. Nizamabad | 923 | 167 | 6 | 130 | 37 | 22% | 7 | • |
| 22. Warangal | 1076 | 163 | 7 | 82 | 81 | 50% | 13 | |
| Total | 28106 | 4610 | | 3313 | 1297 | | | |

• అధిక శాతం సంఘాలు పరపతేతర వ్యాపారము నిర్వహిస్తున్నాయి.



Scanned by CamScanner

**విశ్లేషణ**

పై పట్టికను విశ్లేషించగా ఈ క్రింది అంశాలు వెల్లడవుతున్నాయి.

1. అ) సరాసరి 2,3,4, గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. గల కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, జిల్లాలలో వరుసగా 14%, 12%, 16% పి.ఏ.సి.ఎస్. మాత్రమే, ఆర్థిక స్వయం సమృద్ధి సాధించ లేకపోయాయి.

   ఆ) అనగా సభ్యునికి అందుబాటులో సంఘము ఈ జిల్లా ఉందని స్పష్టమవుతుంది.

   ఇ) అందువలన సభ్యుని చొరవ పెరిగి, పాలకవర్గాలు పరపతేతర సేవలు కూడ అందించగలుగుతున్నాయి.

2. అ) సరాసరి 12, 9, 10 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. గల శ్రీకాకుళం, విజయనగరం, మహబూబ్‌నగర్ జిల్లాల లో అధికశాతం వరుసగా 73%, 79%, 42% పి.ఏ.సి.ఎస్.లు నష్టాలలో ఉన్నాయి. (స్వయం సమృద్ధిని సాధించలేక పోతున్నాయి).

   ఆ) అనగా, సభ్యునికి సంఘం అందుబాటులో లేదని స్పష్టమవుతుంది.

   ఇ) అందువలన సభ్యుని చొరవ ప్రదర్శించటానికి అవకాశం లేదు. నిరాసక్తగా పాలకవర్గాలు ఉన్నట్లు తెలుస్తుంది. కాబట్టి అధిక సంఘాలలో పరపతేతర వ్యాపారాలు నిర్వహించ బడుట లేదు.

   ఈ) ఈ కారణాల వలన అధిక శాతం పి.ఏ.సి.ఎస్.లు నష్టాలలో ఉండుట వలన శ్రీకాకుళం, విజయనగరం, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు నష్టాలకు గురి అయి, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 11 సెక్షన్ క్రిందికి వచ్చాయి.

3. అ) సంఘం ఆర్థిక సహాయం సమృద్ధికి కీలకము నిర్వహణ ఖర్చులు కాదని తెలుస్తుంది. సభ్యునికి సంఘం అందుబాటులో ఉండి, పరపతేతర సేవలు అందించటం ద్వారా, నిర్వాహణ ఖర్చులు అధిగమించవచ్చని తెలుతుంది. (ఉదా: సరాసరి 2 గ్రామాలలో ఒక పి.ఏ.సి.ఎస్. గల కృష్ణజిల్లా)

   ఆ) సంఘం ఆర్థిక స్వయం సమృద్ధికి, సంఘం విస్తీర్ణం పెంచడం ద్వారా సాధించ లేమని రుజువౌతుంది. (ఉదా: సరాసరి 12, 9, 10 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. గల, శ్రీకాకుళం, విజయనగరం, మహబూబ్‌నగర్ జిల్లాలు).

4. అ) ప్రభుత్వము తరచు ప్రకటిస్తున్నట్లు నష్టాలకు గురి అవుతున్న సంఘాలను, మూసివేసి కనీసంగా మండలానికి ఒకటైన ఉంచడం ద్వారా అవి స్వయం సమృద్ధి సాధించగలుగుతాయని పేర్కొంటుంది.

   బి) పై పట్టిక (9 భాగం)లో చూపిన విధంగా, నష్టాలకు గురవుతున్న సంఘాలను తీసివేయగా, ఆ జిల్లాలలో సరాసరి గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. యీ విధంగా ఉంటాయి. శ్రీకాకుళం, 44 గ్రామాలు, విజయనగరం - 44, విశాఖ పట్టణం 35, కడపలో 10 గ్రామాలకు ఒక్క పి.ఏ.సి.ఎస్. ఆదిలాబాద్‌లో - 13, మహబూబ్‌నగర్- 17, వరంగల్‌లో 13 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. ఏర్పడుతుంది.

   సి) అంటే, శ్రీకాకుళంలో సరాసరి 12 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్. ఉండి నష్టాలకు గురి అవుతుంటే 44 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్.గా మారుస్తే సభ్యునికి సంఘం మరింత దూరం అవుతుంది. సభ్యుని, పాలకవర్గం ఆజమాయిషి సాధ్యము కాకపోవచ్చు.

   డి) అనగా కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలలో మాత్రమే సరాసరి 2, 4 గ్రామాలకు ఒక్క పి.ఏ.సి.ఎస్. ఉండి, సభ్యులకు అందుబాటులో ఉండి సంఘాలు అభివృద్ధి దశలో ఉండే అవకాశం ఉంది.

   ఈ) మిగతా, 18 జిల్లాలలో సంఘాలు సభ్యునికి దూరంగా ఉండి, బ్రురోకని ఆధిపత్యం పెరిగి, సహకార స్ఫూర్తిని, ఈ సంఘాలు కోల్పోతయాని స్పష్టమవుతుంది.

   ఉ) ఈ క్రమములో, 18 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు నష్టాలకు గురి అయి, 11 సెక్షన్ లోకి పోయి నాబార్డు నుండి తిరిగి ఫైనాన్స్ పొందే అర్హత కోల్పోయి, పి.ఏ.సి.ఏస్ ద్వారా రైతులకు సేవలందించవు. అక్షరాల సహకార పరపతి ఈ జిల్లా నిర్వీర్యము అవుతుందని తెలుతుంది.

   ఊ) ఈ జిల్లాలోని రైతులు అనివార్యంగా ప్రైవేటు ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల ప్రభావములోకి నెట్టి వేయబడుతారు.



Scanned by CamScanner

**విశ్లేషణ చూపుతున్న దారి :**

సరాసరి 2-4 గ్రామాలకు ఒక పి.ఏ.సి.ఎస్.గా పునర్వ్యవస్థీకరించడము. సభ్యుని చొరవ ద్వారా సహకార వ్యవస్థ అభివృద్ధి చెందగల్గుతుందని చరిత్ర ఋజువు చేసింది. కాబట్టి సంఘాన్ని సభ్యునికి అందుబాటులోకి తీసుకు రావడమే కీలకము. అంతే కాని, నిర్వహణ ఖర్చులు సాధించడం కొరకు సంఘం విస్తీరణం పెంచడము అనేది సంఘాన్ని మరింత నష్టాలకు గురి చేస్తుందని నిరూపితమవుతుంది.

పై పట్టిక విశ్లేషణ ద్వారా సరాసరి 3-4 గ్రామాలకు ఒక్క పి.ఏ.సి.ఎస్. ఉండుట ద్వారా, సభ్యునికి సంఘం అందుబాటులో ఉండి, వారి చొరవ పెరగడం ద్వారా, పాలక వర్గాలు, క్రియాశీలంగా వ్యవహరించి, పరపతేతర సేవలైన, మార్కెటింగ్, వినియోగ, బ్యాంకింగ్ సేవలు అందించుటకు ప్రయత్నించటము ద్వారా నష్టాలను అధిగమించి స్వయం సమృద్ధి సాధిస్తాయని నిరూపితమవుతుంది.

ఈ క్రమములో ఆయా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు లాభాల బాటలోకి వచ్చి రైతులకు అన్ని రకాల సేవలందించటానికి పరపతిని యివ్వ గలుగుతాయి. పరోక్షంగా రైతులు స్వయం సమృద్ధి చెందటానికి దోహదం చేస్తుంది సహకార వ్యవస్థ.

తమరు సానుకూలంగా, సమగ్రంగా పరిశీలించి, రాష్ట్రంలో సహకార పరపతి వ్యవస్థ నిర్వీర్యము కాకుండా, కాపాడి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్ వ్యవస్థీకరణ సంఘము సభ్యునికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని "సహకార సంరక్షణ సమితి" రాష్ట్ర కన్వీనింగ్ కమిటి విజ్ఞప్తి చేస్తుంది.

సహకార ఉద్యమ సేవలో

S. Bhumaiah

**(సంభారపు భూమయ్య)**
కన్వీనర్
రాష్ట్ర కన్వీనింగ్ కమిటి
"సహకార సంరక్షణ సమితి"



Scanned by CamScanner